# శుభవార్త కథాపుస్తకం

## మూడు





ఇది నా శుభవార్త కథాపుస్తకం మూడు నా పేరు

______________________________________

నా శుభవార్త కథాపుస్తకం మూడుని నేను చదవగలను.

ఈ కథలు సృష్టికర్తయైన దేవుని పరిశుద్ధ గ్రంథంలోనివి.
ఈ కథాపుస్తకం లోని చిత్రాలన్నీ ఇండియాలోని కొండజాతి పిల్లలు వేసినవి.

శుభవార్త కథాపుస్తకం మూడు. రచనాస్వామ్యహక్కు 2016.
ఇండియాలో ముద్రించబడినది. విచారణలకై సంప్రదించండి: WBTC India, P.O. Box 8478, Bangalore 560084. Email: info@wbtcindia.com





చెడ్డ రాజు..............................................2-27
గొర్రెలుకాసే పిల్లవాడు.........................28-32

# చెడ్డ రాజు

చాలా ఏళ్లు గడిచాయి.

అబ్రాహాము పిల్లలు, వారి పిల్లలు, వారి పిల్లలు, వారి పిల్లల పిల్లలు సృష్టికర్తయైన దేవునికి పాడుతుండటం నేను చూస్తున్నాను.







పిల్లలు ఇలా అనటం నేను వింటున్నాను, 'సృష్టికర్తవైన దేవా, దయచేసి మమ్మల్ని రక్షించు.'

చెడ్డ రాజును నేను చూస్తున్నాను.
స్పృష్టికర్తయైన దేవునికి పాడే
ప్రతి ఒక్కరిని ఆ చెడ్డ రాజు ద్వేషిస్తాడు.







నేను ఇంకో మనిషిని చూస్తున్నాను.
అతని పేరు మోషే.
మోషే స్పృష్టికర్తయైన
దేవునికి పాడుతున్నాడు.

మోషే మండుతున్న ఒక చెట్టువైపు
చూస్తుండటం నేను చూస్తున్నాను.
సృష్టికర్తయైన దేవుడు మంటలోనుండి
ఇలా అనటం నేను వింటున్నాను,
'మోషే, "నా ప్రజల్ని స్వతంత్రంగా
వెళ్లనివ్వు!" అని సృష్టికర్తయైన దేవుడు
చెప్పాడని చెడ్డ రాజుకు చెప్పు.'







మోషేకు ఒక సహోదరుడున్నాడు.
అతని పేరు అహరోను.
మోషే, అహరోను చెడ్డ రాజు దగ్గరకు
వెళ్లటం నేను చూస్తున్నాను.

మోషే చెడ్డ రాజుతో ఇలా అనటం
నేను వింటున్నాను,
‘సృష్టికర్తయైన దేవుడు, “నా ప్రజల్ని
స్వతంత్రంగా వెళ్లనివ్వు!” అని చెప్పాడు.’







చెడ్డ రాజు ఇలా అనటం నేను
వింటున్నాను, ‘సృష్టికర్తయైన
దేవునికి పాడే ప్రజలను నేను
స్వతంత్రంగా వెళ్లనివ్వను.’

సృష్టికర్తయైన దేవుడు ఇలా
అనటం నేను వింటున్నాను,
‘అహరోనూ, నీ చేతి కర్రను
కింద పడవెయ్యి.’
అహరోను తన చేతి కర్రను కింద
పడవెయ్యటం నేను చూస్తున్నాను.







అహరోను చేతి కర్ర పాముగా
మారటం నేను చూస్తున్నాను.
అది బుసకొడుతోంది...
బుసకొడుతోంది...బుసకొడుతోంది.

చెడ్డ రాజు తన మంత్రగాళ్లతో ఇలా
అనటం నేను వింటున్నాను,
'మీ చేతి కర్రలను కింద పడవెయ్యండి.'

మంత్రగాళ్లు తమ చేతి కర్రలను కింద
పడవెయ్యటం నేను చూస్తున్నాను.







మంత్రగాళ్ల చేతి కర్రలు పాములుగా
మారటం నేను చూస్తున్నాను.




అవి బుసకొడుతున్నాయి...
బుసకొడుతున్నాయి...
బుసకొడుతున్నాయి.



అహరోను పాము మంత్రగాళ్ల పాములను
తింటూ...తింటూ...తింటూ...ఉండటం
నేను చూస్తున్నాను.
సృష్టికర్తయైన దేవుడు
అత్యధిక బలవంతుడు!








మోషే ఇలా చెప్పటం
నేను వింటున్నాను,
‘సృష్టికర్తయైన దేవుడు,
“నా ప్రజల్ని స్వతంత్రంగా వెళ్లనివ్వు!”
అని చెప్పాడు.’
చెడ్డ రాజు ఇలా అనటం
నేను వింటున్నాను, ‘సృష్టికర్తయైన
దేవునికి పాడే ప్రజలను
నేను స్వతంత్రంగా వెళ్లనివ్వను.’

మోషే చెడ్డ రాజుతో ఇలా
అనటం నేను వింటున్నాను,
'ఈ రాత్రి ప్రతి కుటుంబంలోని
మొదటి కొడుకు చనిపోతాడు.'







సృష్టికర్తయైన దేవుడు ఇలా
అనటం నేను వింటున్నాను,
'మోషే, ఒక గొర్రెపిల్లను
బలి ఇవ్వమని,
గొర్రెపిల్ల రక్తాన్ని ఇళ్ల
ద్వారబంధాలమీద పూయమని
నాకు పాడే నా ప్రజలకు చెప్పు.
నేను రక్తాన్ని చూచినప్పుడు,
నా ప్రజలు చావరు.'

సృష్టికర్తయైన దేవునికి పాడే
ప్రతి ఒక్కరు గొఱ్ఱెపిల్ల రక్తాన్ని
వాళ్ల ఇళ్ల ద్వారబంధాలమీద పూశారు.







ఆ రాత్రి, సృష్టికర్తయైన
దేవునికి పాడని ప్రతి
కుటుంబంలోని మొదటి
కొడుకు చనిపోయాడు.

ఆ రాత్రి, సృష్టికర్తయైన
దేవునికి పాడే ప్రతి
కుటుంబంలోని మొదటి
కొడుకు బతికాడు.

ఆ రాత్రి, చెడ్డ రాజు సృష్టికర్తయైన
దేవునికి పాడే ప్రజలను
స్వతంత్రంగా వెళ్లనిచ్చాడు.
సృష్టికర్తయైన దేవుడు
అత్యధిక బలవంతుడు!







కాలం గడిచింది.
చెడ్డ రాజు ఇలా అనటం
నేను వింటున్నాను,
'సృష్టికర్తయైన దేవునికి
పాడే ప్రజల వెనుక నేను వెళ్లి,
వాళ్లను చంపేస్తాను.'
త్వరగా, చెడ్డ రాజు,
అతని సైన్యం వస్తున్నారు...

మోషే, సృష్టికర్తయైన దేవునికి
పాడే ప్రజలు ఒక పెద్ద, పెద్ద, పెద్ద
నది దగ్గర నిలబడి ఉండటం
నేను చూస్తున్నాను.

త్వరగా, చెడ్డ రాజు,
అతని సైన్యం వస్తున్నారు...







మోషే ఇలా చెప్పటం
నేను వింటున్నాను,
'సృష్టికర్తయైన దేవుడు
పెద్ద, పెద్ద, పెద్ద నదిగుండా
ఒక దారిని కలుగజేస్తాడు.
సృష్టికర్తయైన దేవుడు
మనలను రక్షిస్తాడు.'

సృష్టికర్తయైన దేవుడు
పెద్ద, పెద్ద, పెద్ద నది
నీళ్లను వేరుచేశాడు.
మోషే, సృష్టికర్తయైన దేవునికి
పాడే ప్రజలు ఆ దారిమీద
ఆ పెద్ద, పెద్ద, పెద్ద నదిగుండా
నడవటం నేను చూస్తున్నాను!







చెడ్డ రాజు, అతని సైన్యం
పెద్ద, పెద్ద, పెద్ద నదిగుండా
వెంబడించటం
నేను చూస్తున్నాను.

నీళ్లు చెడ్డ రాజు, అతని సైన్యం
మీద పడటం నేను చూస్తున్నాను.
చెడ్డ రాజు, అతని సైన్యం చనిపోయారు.







మోషే, సృష్టికర్తయైన దేవునికి
పాడే ప్రజలు స్వతంత్రంగా
ఉండటం నేను చూస్తున్నాను.
సృష్టికర్తయైన దేవుడు
అత్యధిక బలవంతుడు!

# గొఱ్ఱెలుకాసే పిల్లవాడు



గొఱ్ఱెలుకాసే ఒక పిల్లవాడిని
నేను చూస్తున్నాను.
అతని పేరు దావీదు.
దావీదు అబ్రాహాము
కుటుంబస్థుడు. చాలా ఏళ్లు గడిచాయి.
గొఱ్ఱెలుకాసే పిల్లవాడైన దావీదు
ఇప్పుడు రాజు అయ్యాడు.










రాజైన దావీదు సృష్టికర్తయైన
దేవునికి పాడటం
నేను వింటున్నాను.
'సృష్టికర్తవైన దేవా,
నీవే నాకు సమస్తం.
సృష్టికర్తవైన దేవా,
నీవు నాకు జీవాన్నిస్తావు.

సృష్టికర్తపైన దేవా, నీవు నాకు
సమాధానాన్నిస్తావు.

సృష్టికర్తపైన దేవా,
నీవు నన్ను రక్షిస్తావు.

సృష్టికర్తపైన దేవా,
నీవు నన్ను కాపాడతావు.








సృష్టికర్తపైన దేవా,
నీవు నన్ను ప్రేమిస్తావు.

సృష్టికర్తపైన దేవా, ఎప్పటికి,
ఎల్లప్పటికి, శాశ్వతంగా
నీవు నాతో ఉన్నావు.'

సృష్టికర్తయైన దేవుడు రాజైన
దావీదుతో ఇలా అనటం
నేను వింటున్నాను,
‘నీ కుటుంబంద్వారా ప్రతి
ఒక్కరిని ఎప్పటికి, ఎల్లప్పటికి,
శాశ్వతంగా నేను రక్షిస్తాను.’
సృష్టికర్తయైన దేవుడు వస్తున్నాడు.

